


EVENING EDITION
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
శనివారం
04-10-2025
పేజీలు: 02



## నవంబర్ 23న భారత్‌కు నీరవ్ మోదీ?

పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.వేల కోట్ల రుణాలు ఎగవేసిన కేసులో.. డైమండ్ వ్యాపారి నీరవ్ మోదీ ప్రస్తుతం లండన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. నీరవ్ మోదీని త్వరలోనే భారత్‌కు అప్పగించేందుకు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. బ్రిటన్ అధికారులు వచ్చే నెల అంటే నవంబర్ 23న నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించనున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. అతన్ని ముంబైలోని ఆర్థర్ రోడ్డు జైలులో ఉంచనున్నట్లు సమాచారం.ఇక ఈ వ్యవహారంలో మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ.. ఇప్పటిదాకా దేశ, విదేశాల్లోని రూ.2,596 కోట్ల విలువైన నీరవ్ ఆస్తుల్ని అటాచ్ చేసింది. ముంబైలోని బ్రాడీ హౌజ్ పీఎన్‌బీ శాఖ కేంద్రంగా ఈ కుంభకోణం జరిగింది. బ్యాంక్ ఉన్నతాధికారులతో కలిసి నకిలీ/మోసపూరిత ఎల్‌వోయూలతో నీరవ్, చోక్సీలు వేల కోట్ల రుణాలను పొందారు.



## వెస్టిండీస్‌తో జరిగిన ఫస్ట్ టెస్టులో ఇండియా భారీ విజయం

వెస్టిండీస్‌తో జరిగిన ఫస్ట్ టెస్టులో ఇండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. అహ్మదాబాద్ టెస్టులో ఇన్నింగ్స్ 140 రన్స్ తేడాతో గిల్ సేన గెలుపొందింది. ఇవాళ రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ కుప్పకూలింది. కేవలం 146 పరుగులకే ఆలౌటైంది. మూడో రోజు ఉదయం ఆట ప్రారంభానికి ముందే ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయడంతో.. వెస్టిండీస్ బ్యాటింగ్ ప్రారంభించింది. ఫస్ట్ సెషన్‌లోనే భోజన విరామ సమయానికి ముందు విండీస్ అయిదు వికెట్లను కోల్పోయింది. భారత స్పిన్నర్లు విండీస్ బ్యాటర్లకు దడపుట్టించారు. స్పిన్‌కు అనుకూలిస్తున్న అహ్మదాబాద్ పిచ్‌పై రెండో ఇన్నింగ్స్‌లో చెలరేగిపోయారు. విండీస్ బ్యాటర్లు చాలా ఈజీగా తమ వికెట్లను సమర్పించుకున్నారు. భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్దీప్ రెండు వికెట్లు తీసుకున్నారు. విండీస్ బ్యాటర్లలో అథనేజ్ 38, గ్రీవ్స్ 25 రన్స్ చేశారు.






## భారత్ ఎవరి ముందు తలవంచదు..
# అమెరికాకు పుతిన్ వార్నింగ్

నల్ల సముద్రంలోని సోచి రిసార్ట్ నగరంలో జరిగిన వాల్డాయ్ డిస్కషన్ గ్రూప్ సమావేశంలో పుతిన్ మాట్లాడారు. "భారత్ మన ఇంధన వనరులను వదులుకుంటుందా? అలా జరిగితే.. మనం కొన్ని నష్టాలను చవిచూడాల్సి వస్తుంది. కొందరు ఆ నష్టాన్ని దాదాపు 9 నుంచి 10 బిలియన్ డాలర్లు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. కానీ భారత్ మన చమురును కొనడం ఆపకపోతే.. ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. నష్టం కూడా ఆ మేరకే ఉంటుంది. (భారత ప్రజలు) తమను తాము ఎవరిచేత అవమానించబడటానికి ఎప్పటికీ ఒప్పుకోరు. ప్రధాని మోదీ కూడా అలాంటి నిర్ణయాలు తీసుకోరు" అని పుతిన్ అన్నారు. అమెరికా విధించిన సుంకాల వల్ల భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను.. రష్యా చమురు దిగుమతుల ద్వారా బ్యాలన్స్ చేయొచ్చని పుతిన్ అన్నారు. అంతేకాకుండా భారత్ సార్వభౌమ దేశంగా మరింత ప్రతిష్టను పొందుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని పుతిన్ ప్రశంసించారు. ఆయనను బ్యాలన్స్‌డ్, తెలివైన, జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకుడు అని అభివర్ణించారు. భారత్, రష్యా మధ్య ప్రత్యేక సంబంధం ఉందన్న పుతిన్.. భారత ప్రజలు దీన్ని మరచిపోరని నేను నమ్ముతున్నాన్నారు. దాదాపు 15 ఏళ్ల క్రితం.. తాము ఒక ప్రివిలేజ్డ్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ గురించి ఒక ప్రకటన చేశామని.. అదే ఇరు దేశాల సంబంధాలకు సరైన నిర్వచనం అని అన్నారు.

పుతిన్ వార్నింగ్..
రష్యా నుంచి చమురు దిగుమతులు ఆగిపోతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై చాలా భారం పడుతుందని పుతిన్ హెచ్చరించారు. చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లకు పైగా వెళ్తాయన్నారు. భారత్‌తో ఉన్న వాణిజ్యం, పేమెంట్ సమస్యలను బ్రిక్స్ లేదా ఇతర మార్గాల ద్వారా పరిష్కరించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా నాటో దేశాలన్నీ యుద్ధంలో తమతో పోరాడుతున్నాయన్నారు. ఇంకా ఈ విషయాన్ని దాచలేదన్నారు. యుద్ధం ఇంకా కొనసాగడానికి యూరప్ కారణమని చెప్పారు. యుద్ధాన్ని ఆపడానికి బ్రిక్స్, అరబ్ దేశాలు చేస్తున్న ప్రయత్నాలను పుతిన్ ప్రశంసించారు.



## అమెరికాలో వైభవంగా అంబటి కూతురు పెళ్లి

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు కూతురు డాక్టర్ శ్రీజ వివాహం అమెరికాలో అంగరంగ వైభవంగా జరిగింది. ఇల్లినాయిస్‌లోని మహాలక్ష్మి దేవాలయంలో తెలుగు సంప్రదాయాల నడుమ వేడుక సాగింది. వరుడు హర్ష అమెరికాలోని డోయిచ్ బ్యాంక్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. వివాహం కన్నులపండుగగా జరిగింది. ఏపీలో త్వరలో రిసెప్షన్ నిర్వహించనున్నట్లు సమాచారం.



## టీడీఆర్ జారీలో వేల కోట్ల కుంభకోణం.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

నగరంలో ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) జారీలో కుంభకోణం జరుగుతోంది అని నేను వెల్లడించి ఆరు నెలలు దాటింది.. ఇప్పుడది తీవ్ర రూపం దాల్చి వేలకోట్ల భారీ కుంభకోణం అయ్యింది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో ముఖ్యనేత అనుచరుడి కనుసన్నల్లోనే టీడీఆర్‌ల బ్లాక్ దందా కొనసాగుతోంది. జీహెచ్ఎంసీలో కొత్త టీడీఆర్‌ల జారీ నిలిపివేసి, కాంగ్రెస్ గద్దలు కృత్రిమ కొరత సృష్టించి వేల కోట్లు దండుకుంటున్నారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. అసలే డిమాండ్ లేక మూలుగుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని కాంగ్రెస్ నేతలు తమ అవినీతితో ఉన్న ఊపిరి తీస్తున్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు.



## కుర్రాళ్లను పాగల్‌గాళ్లను చేస్తున్న పాయల్

RX100 మూవీ హీరోయిన్ మరోసారి తన పరువాలు చూపిస్తూ సోషల్ మీడియాలో కుర్రవాళ్ల చూపులకు వల విసురుతోంది. ఫస్ట్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన ఈముద్దుగుమ్మ తర్వాత చకిలపడింది.నెగిటివ్ షేడ్ ఉన్న పాత్రతో కుర్రాళ్ల హృదయాల్ని గెలుచుకున్న ఈ అమ్మడు ఇప్పుడు తన క్లీవేజ్ పార్ట్ చూపిస్తూ కుర్రాళ్ల హార్ట్ బ్లాస్టర్ చేస్తోంది. పాయల్ రాజ్‌పూజ్ కి టాలీవుడ్‌లో అవకాశాలు వచ్చినప్పటికి సక్సెస్ మాత్రం దరిదాపుల్లోకి కూడా రావడం లేదు.అందుకే సోషల్ మీడియాని అడ్డాగా మార్చుకొని అందాలను ఎర వేస్తోంది. తన హాట్ హాట్ సొగసులు చూపిస్తూ ఫోటోలకు బోల్డ్ లుక్స్‌తో పోజులిచ్చింది. రీసెంట్‌గా ఐరన్ చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ బ్యూటిఫుల్ స్మైల్, కలర్ ఫుల్ డ్రెస్సులో అదరగొట్టింది.హీరోయిన్‌కి ఉండాల్సిన అన్నీ క్వాలిటీస్ ఉన్నప్పటికి ఫస్ట్ సినిమాలో నెగిటివ్ షేడ్ ఉన్న పాత్ర చేయడం వల్లే ఏమో ఆమెను అలాంటి పాత్రలకే పరిమితం చేశారు డైరెక్టర్లు. ఇక కుర్రవాళ్లు కూడా ఆమెను అలాగే అందాలు ఆరబోసే పాత్రల్లో కనిపిస్తేనే చూడాలని ముచ్చటపడుతున్నారు.

## నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న భారీ వరద..

నాగార్జునసాగర్ డ్యామ్‌కు వరద ప్రవాహం కొనసాగుతున్నది. దీంతో అధికారులు 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. 2.70 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, అంతే మొత్తంలో దిగువకు వెళ్తున్నది. స్పిల్ వే ద్వారా 2.16 లక్షల క్యూసెక్కులు వెళ్తుండగా, ఎడమ కాల్వకు 8193 క్యూసెక్కులు, విద్యుత్ కేంద్రానికి 33,291 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 587.30 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలకుగాను 305.68 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. మరోవైపు జూరాల ప్రాజెక్టుకు 2,63,370 క్యూసెక్కుల వరద వస్తుండగా, 2,70,754 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.






## టోల్‌గేట్ల వద్ద ఫాస్టాగ్‌పై కేంద్రం రెండు కొత్త నిబంధనలు

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన కబురు చెప్పింది. టోల్‌గేట్ల వద్ద ఫాస్టాగ్ చెల్లింపుల విషయంలో రెండు కీలకమైన కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ఈ మార్పుల వల్ల ఫాస్టాగ్ లేని వాహనదారులకు కొంత ఊరట లభించనుంది. కొత్త నిబంధనలు నవంబర్ 15 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి.ఇప్పటివరకు ఫాస్టాగ్ లేని వాహనాలు టోల్ ప్లాజాల వద్ద సాధారణ రుసుముకు రెట్టింపు మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించాల్సి ఉండేది. కేంద్రం ఈ నిబంధనను సవరించింది. ఇకపై ఫాస్టాగ్ లేనివారు నగదు రూపంలో చెల్లిస్తే యథావిధిగా రెట్టింపు రుసుము వసూలు చేస్తారు. అయితే, వారికి యూపీఐ ద్వారా చెల్లించే కొత్త అవకాశాన్ని కల్పించారు. యూపీఐ ద్వారా చెల్లింపు జరిపితే సాధారణ రుసుముకు 1.25 రెట్లు చెల్లిస్తే సరిపోతుంది. ఉదాహరణకు, సాధారణ టోల్ రూ.100 అనుకుంటే, ఫాస్టాగ్ ఉన్నవారు రూ.100 చెల్లిస్తారు. ఫాస్టాగ్ లేనివారు నగదు ఇస్తే రూ.200, అదే యూపీఐ ద్వారా చెల్లిస్తే రూ.125 చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.అదేవిధంగా, ఫాస్టాగ్ ఉన్న వాహనదారులకు కూడా కేంద్రం మరో కొత్త నిబంధనను తీసుకొచ్చింది. వాహనానికి ఉన్న ఫాస్టాగ్ ఖాతాలో తగినంత డబ్బు ఉన్నప్పటికీ, టోల్‌గేట్ వద్ద సాంకేతిక కారణాల వల్ల స్కానింగ్ వ్యవస్థ ఫెయిల్ అయి డబ్బులు కట్ కాకపోతే, ఆ వాహనదారులు ఎలాంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా వెళ్లిపోవచ్చు. ఈ నిర్ణయంతో టోల్ ప్లాజాల వద్ద సిస్టమ్ వైఫల్యాల వల్ల ప్రయాణికులకు కలిగే ఇబ్బందులకు తెర పడనుంది.

## ఇటలీలోని గ్రోసెటో సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

ఇటలీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన గ్రోసెటో పట్టణ సమీపంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారని, వారిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారని అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అవసరమైన సహాయం అందిస్తున్నామని ఇటలీలోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం ప్రకటించింది.స్థానిక మీడియా కథనాల ప్రకారం, గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఆసియా పర్యాటకులతో వెళుతున్న తొమ్మిది సీట్ల మినీబస్సు, ఎదురుగా వస్తున్న ఒక వ్యాన్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, వారిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్లు భారత రాయబార కార్యాలయం ధృవీకరించింది. మృతులు నాగపూర్ కు చెందినవారని గుర్తించారు."గ్రోసెటో సమీపంలో జరిగిన ప్రమాదంలో నాగపూర్ కు చెందిన ఇద్దరు భారతీయ పౌరులు మరణించడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. గాయపడిన కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం. మృతుల కుటుంబ సభ్యులతోనూ, స్థానిక అధికారులతోనూ మేము టచ్‌లో ఉన్నాం. వారికి అన్ని విధాలుగా సహాయం అందిస్తాం" అని భారత రాయబార కార్యాలయం ఎక్స్ వేదికగా తెలిపింది.ప్రమాద సమాచారం అందిన వెంటనే ఇటలీ అధికారులు భారీ సహాయక చర్యలు చేపట్టారు. రెండు అగ్నిమాపక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని, వాహనాలలో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీశాయి. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారిని మెరుగైన వైద్యం కోసం రెండు రెస్క్యూ హెలికాప్టర్ల ద్వారా సియెనా, ఫ్లోరెన్స్ నగరాల్లోని ఆసుపత్రులకు తరలించారు. మరికొందరిని గ్రోసెటోలోని స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## పొన్నం ప్రభాకర్ కంటే నేనే సీనియర్..
# విరుచుకుపడ్డ అంజన్ కుమార్ యాదవ్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య విబేధాలు తారాస్థాయికి చేరుకున్నాయి. టికెట్ కోసం ప్రయత్నిస్తున్న సీనియర్ నాయకుడు అంజన్ కుమార్ యాదవ్.. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌పై సీరియస్ అయ్యారు. పొన్నం ప్రభాకర్ కంటే నేనే సీనియర్ అని ఆయనకు అంజన్ కుమార్ యాదవ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ టికెట్ హైకమాండ్ నిర్ణయిస్తుంది.. పొన్నం ప్రభాకర్ కాదు అని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఒకే కుటుంబంలో ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎంతో మంది ఉన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయన భార్య పద్మావతి, కోమటిరెడ్డి బ్రదర్స్, మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం, ఆయన అన్న మల్లు రవి ఎంపీ, వివేక్ మంత్రి, ఆయన కొడుకు ఎంపీ, ఆయన అన్న ఎమ్మెల్యే.. ఇలా కాంగ్రెస్ పార్టీలో చాలా మంది ఉన్నారు.. నా కొడుకు ఎంపీ అయితే, నాకు ఎమ్మెల్యే టికెట్ ఎందుకు ఇవ్వరు ? అని కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ నిలదీశారు. ఇక జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల నేపథ్యంలో తనకే టికెట్ వస్తుందని అంజన్ కుమార్ యాదవ్ ముమ్మరంగా ప్రచారం చేసుకుంటున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా అంజన్ కుమార్ కటౌట్లను ఏర్పాటు చేశారు. ఆయన అనుచరులు ఇంటింటికి తిరిగి అభ్యర్థి అంజన్ కుమార్ యాదవే అని ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే.




## హైదరాబాద్ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో అడ్మిషన్ల మహా సందడి..
# పోలీస్ కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లోని యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (YIPS) లో ప్రాథమిక విద్యా దశలో చేరాలనుకునే విద్యార్థులకు సంతోషకరమైన వార్త. 1 నుంచి 6వ తరగతి వరకు అడ్మిషన్లు ఇప్పటికే ప్రారంభమైనట్లు పోలీస్ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ స్కూల్, పోలీస్ సిబ్బంది పిల్లల విద్యను మరింత బలోపేతం చేయడానికి రూపొందించబడినది, అయితే సాధారణ ప్రజల పిల్లలకు కూడా అవకాశాలు అందించడం ద్వారా సమాజంలో ఐక్యతను పెంపొందిస్తోంది.
ఈ ప్రకటన శుక్రవారం డీజీపీ కార్యాలయం ద్వారా విడుదల చేయబడింది, ఇది తల్లిదండ్రులలో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది.స్కూల్ అడ్మిషన్లు ప్రారంభమైన నేపథ్యంలో, ఆసక్తి చూపుతున్న తల్లిదండ్రులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. YIPS, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ విద్యా సంస్థ, బాలల అంగీకార ప్రామాణిక (CBSE) విధానాన్ని అనుసరిస్తూ, డిసిప్లిన్, నైతిక విలువలు మరియు ఆధునిక విద్యా సాంకేతికతలపై దృష్టి సారిస్తుంది. మొదటి నుంచి ఆరవ తరగతి వరకు ఉచిత విద్య, భోజనం, యూనిఫాం వంటి సౌకర్యాలు అందించబడతాయి.
ఈ స్కూల్‌లో చేరిన పిల్లలు, పోలీస్ సిబ్బంది కుటుంబాల నుంచి వచ్చినవారైతే మరింత ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తును రూపొందించుకోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.అడ్మిషన్లలో ప్రత్యేక రేషో: స్కూల్‌లో మొత్తం సీట్లలో 50 శాతం పోలీస్ సిబ్బంది పిల్లలకు, మిగిలిన 50 శాతం సాధారణ ప్రజల పిల్లలకు కేటాయించారు. ఈ విధానం, పోలీస్ శాఖలో పనిచేస్తున్నవారి కుటుంబాలకు మాత్రమే కాకుండా, సమాజంలోని అందరికీ విద్యా అవకాశాలను సమానంగా పంచే ఉద్దేశ్యాన్ని సూచిస్తోంది.
దరఖాస్తు చేసుకోవాలంటే, పిల్లల వయసు, మునుపటి తరగతి మార్కులు, మరియు కుటుంబ వివరాలు సరిగ్గా సమర్పించాలి. ఈ రేషియో వల్ల, పోలీస్ సిబ్బంది కుటుంబాలలో ఉండే ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు, సామాజిక సమతుల్యతను పాటించడం జరుగుతుంది.పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే, YIPS అధికారిక వెబ్‌సైట్ yipschool.inని సందర్శించవచ్చు. అక్కడ ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్, ముఖ్య తేదీలు, మరియు అర్హతా వివరాలు అందుబాటులో ఉన్నాయి. మరిన్ని సందేహాలకు 90591 96161 నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ అవకాశాన్ని వదులుకోకుండా, తల్లిదండ్రులు త్వరగా చర్య తీసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. YIPS ద్వారా, తెలంగాణలోని యువతకు మరింత బలమైన విద్యా పునాది వేస్తూ, భవిష్యత్ పోలీస్ ఆఫీసర్లను తయారు చేయడమే లక్ష్యం.

## బ్లాక్ డ్రెస్‌లో
# అందాల సెగలు

అందాల ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఈ అమ్మడు తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.సీతారామం మూవీతో టాలీవుడ్ అభిమానుల ఫేవరెట్ అయిపోయింది ఈ బ్యూటీ. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని వరసగా సినిమా ఆఫర్స్ అందుకుంది. తర్వాత ఫ్యామిలీ స్టార్, హాయ్ నాన్న పలు సినిమా చేసి తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.బుల్లితెరపై సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. సీరియల్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకొని,సిల్వర్ స్క్రీన్ పైకి అడుగు పెట్టి తన నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. హాయ్ నాన్న సినిమాతో మంచి హిట్ అందుకున్న ఈ బ్యూటీ, ఫ్యామిలీ స్టార్ మూవీతో ఫ్లాప్ అందుకుంది. ఇక ఈ మూవీతో ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కోలీవుడ్ చక్కేసింది ఈ చిన్నది.





## రూ.4 కోట్ల దావా.. ఐశ్వర్యరాయ్
# వీడియోలు తొలగించిన యూట్యూబ్

బాలీవుడ్ అగ్ర తారలు ఐశ్వర్యరాయ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్‌లు చేసిన న్యాయపోరాటానికి యూట్యూబ్ ఎట్టకేలకు దిగొచ్చింది. తమ అనుమతి లేకుండా AI డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా తమ ఫొటోలను, వీడియోలను యూట్యూబ్‌లో ప్రసారం చేస్తున్నారని వాటిని తొలగించాలని కోరుతూ ఈ జంట మొదట ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. అయితే కోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ యూట్యూబ్ ఆ వీడియోలను తొలగించలేదు. దీంతో ఈ విషయంపై ఐశ్వర్య దంపతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంపై మరో అడుగు ముందుకేసి, యూట్యూబ్, దాని మాతృ సంస్థ గూగుల్‌పై ఏకంగా రూ. 4 కోట్లకు భారీ పరువు నష్టం దావా వేశారు. ఈ దావా వేయడంతో యూట్యూబ్ సంస్థ వెంటనే స్పందించింది. దాదాపు 250కి పైగా వీడియో లింక్‌లను యుద్ధ ప్రాతిపదికన తొలగించడమే కాకుండా, అటువంటి కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న ఛానల్స్‌ను బ్లాక్ చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) టెక్నాలజీ పెరుగుతున్న ఈ తరుణంలో సినీ సెలబ్రిటీలకు ఇలాంటి వ్యక్తిత్వ హక్కుల సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ఈ వివాదంలో, ఐశ్వర్యరాయ్ గౌరవం ప్రతిష్ఠ దెబ్బతీసేలా ఉన్న యూఆర్‌ఎల్‌లను వెంటనే తొలగించి బ్లాక్ చేయాలని ఢిల్లీ హైకోర్టు గూగుల్, యూట్యూబ్ సహా అన్ని ప్లాట్‌ఫార్మ్‌లకు నోటీసులు జారీ చేసింది.

## సరూర్‌నగర్‌లో పల్టీకొట్టిన క్రేన్..
# దుర్గా మాత నిమజ్జనంలో అపశృతి

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో దుర్గామాత విగ్రహాల నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. సరూర్ నగర్ చెరువులో దుర్గమ్మను నిమజ్జనం చేస్తుండగా భారీ క్రేన్ అమాంతం గాల్లోకి లేచి పల్టీ కొట్టింది. అయితే అది చెరువులో పడిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అదే రోడ్డు వైపు పడితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉండేది. అనువభం లేని కంపెనీకి నిమజ్జనం బాధ్యతలు అప్పజప్పడంతో ఈ ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. 43 శాతం తక్కువ మొత్తానికి కోట్ చేయడంతో సిటీ క్రేన్ సర్వీసెస్‌కు నిజమజ్జనం టెండర్‌ను జీహెచ్ఎంసీ కేటాయించింది. అయితే అనుభవంతోపాటు మెయింటేనెన్స్ కూడా సరిగా లేకపోవడంతోనే ఈ ఘటన జరిందని బెబుతున్నారు. గత వినాయక నిమజ్జనంలో ట్యాంక్‌బండ్‌పై కూడా ఇదే కంపెనీకి చెందిన క్రేన్‌కు ప్రమాదం జరిగింది. అయినప్పటికీ అదే కంపెనీకి వివిధ చోట్ల కాంట్రాక్టులు అప్పగించడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నారు.



# మతి స్థిమితంలేని మహిళను ఎత్తుకెళ్లిన ట్రక్ డ్రైవర్

మతి స్థితిమతం లేని మహిళలను ఓ లారీ డ్రైవర్ ఎత్తుకెళ్లిన ఘటన ఒడిశాలోని భ్రదక్ పట్టణంలో చోటుచేసుకున్నది. గురువారం అర్ధరాత్రి సమయంలో 16వ నంబర్ జాతీయ రహదారిపై భద్రక్ పట్టణంలోని ఓ దుకాణం వరండాలో ఒక మతి స్థితిమితం లేని మహిళ ఉన్నది. ఆ షాప్ ముందు నుంచి వెళ్తున్న లారీ డ్రైవర్ ఒంటరిగా ఉన్న ఆమెను గమణించాడు. కొద్దిగా ముందుకు వెళ్లిన తర్వాత లారీ ఆపిన అతడు.. తిరిగి రివర్స్‌లో వెనక్కి వచ్చాడు. ఒక్క ఉదుటున లారీలో నుంచి కిందిక దిగి ఆమెవైపు పరుగు ప్రారంభించాడు.






## పారిశ్రామికవేత్తలకు అండగా
# రాష్ట్ర ప్రభుత్వం: గొట్టిపాటి

మంత్రి గొట్టిపాటి రవికుమార్ బృందం ఫ్రాన్స్‌లో పర్యటిస్తోంది. ఈ మేరకు పెట్టుబడి దారులతో మంత్రి గొట్టిపాటి వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు. పారిస్‌లో ఇండో-ఫ్రెంచ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈడీఎఫ్ సంస్థ ప్రతినిధులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. ఏపీలో విదేశీ పెట్టుబడిదారులకు విస్తృత అవకాశాలున్నాయని ఆయన వివరించారు. పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# దారుణం.. లిఫ్ట్ ఇచ్చి మహిళను చంపేశాడు



తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. మహారాష్ట్రకు చెందిన శీలంవార్ లింగవ్వ (55) అనే మహిళకు జైతాపూర్ కు చెందిన బాలకృష్ణ అనే నిందితుడు లిఫ్ట్ ఇచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాల కోసం హత్య చేశాడు. ఈ ఘటన ఎడపల్లి మండలం దూపల్లి గేట్ వద్ద జరిగింది. మృతదేహాన్ని ఆటోలో తరలిస్తుండగా గ్రామస్థులు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఆమె బతుకమ్మ పండుగ నిమిత్తం కూతురి ఇంటికి వచ్చింది. మహిళలు ఎవరిని పడితే వారిని నమ్మి లిఫ్ట్ ఎక్కవద్దని పోలీసులు సూచించారు.